## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న పిఓపిఆర్డి సంతే కొండాపురం లో

బ్రహ్మసముద్రం జనవరి 26 ప్రభాతవార్త

సంతేకొండాపురం పంచాయతీ ఆఫీస్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి ముఖ్య అతిథిగా ఈ ఓ పి ఆర్ డి రంగనాయకులు పాల్గొనగా సర్పంచ్ మల్లెల వనిత అధ్యక్షతన జండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే భారతదేశానికి స్వతంత్రం రావడానికి ఎందరో ప్రాణ త్యాగాలకు నిదర్శనమని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది సల్మా నిర్మల, ముజాహిద్ అభిషేక్ లింగరాజు క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేసు కమిటీ చైర్మన్ సోమశేఖర్ డీలర్ నల్లమల్ల చన్నమల్ల నాయకులు పాపం పల్లి తిప్పేస్వామి, నరసింహులు, దండు తిప్పే స్వామి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎంపీడీవో కార్యాలయంలో జండా ఆవిష్కరణ దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి ప్రభావతమ్మ ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధికారులతో కలిసి జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ ఎంపీటీసీ లతో కలిసి అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థులు ఆటపాటలతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారుల అవార్డును మండలంలోని ఏవో బ్రహ్మసముద్రం నందకిషోర్ ఉత్తమ అధికారిగా అవార్డును అందుకుగా తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు మండల ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్డి పండరీష్ ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు తాము చేసిన విధులను గుర్తించి తమకు అవార్డును అందజేసిన కలెక్టర్ గారికి మండల ప్రజలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ బాలకిషన్

కంబదూరు,జనవరి 26, ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితమే గణతంత్ర దినోత్సవం అని కంబదూరు మండల తహశీల్దార్ బాల కిషన్ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకిషన్ మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి,పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు . మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంపీపీ లక్ష్మీదేవమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించగా , కంబదూరులోని సచివాలయల్లో సర్పంచ్ పద్మావతమ్మ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## రైతుల కందుల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు



రైతు కందుల సేకరణ కేంద్రంలో పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని తూర్పు కోడి పల్లి గ్రామంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు, రైతుల పండించిన ధాన్యాన్ని దళారుల చేతులకి ఇచ్చి ఇబ్బంది కలగకుండా పండించిన కందులన్నీ నేరుగా రైతులు కేంద్రాలకు తీసుకొచ్చి అమ్ముకునే విధానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ,ఒక క్వింటాలు కందుల ధర రూ 7550 రు విక్రయిస్తారు అని పది రోజుల్లోగా రైతుల ఖాతాల్లోకి డబ్బులుచెల్లించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది, అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు తెలియజేయడం జరిగింది ,ఈకార్యక్రమంలోకళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేసులు అర్జీ శివశంకర్ కరుణం మల్లికార్జున మల్లేపల్లి నారాయణ కొల్లాపురప్ప కోడిపల్లి రామాంజనేయులు కొండాపురం సర్పంచ్ లాల్ కృష్ణ తలారి సత్యనారాయణ బసవరాజు శివానంద చౌడప్ప నాగన్న రైతు సంఘం అధ్యక్షులు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సచివాలయం ఉద్యోగిగా శ్రీనివాస్

లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి సచివాలయం-2లో డిజిటల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెండవ ఏడాది కూడా ఉత్తమ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్గా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శ్రీనివాస్ ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్ అవార్డును జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఆధార్ క్యాంపులను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడడం జరిగిందని ఇందుకు గుర్తింపుగా తనకు ఈ అవార్డు లభించిందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం.

బొమ్మనహల్, జనవరి 26 ప్రభాత వార్త

బొమ్మనహల్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మహాత్మ గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూల హారాలు వేసి నివాళులర్పించారు, తాసిల్దారు మునివేలు జాతీయ జెండా ఆవిష్కరించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మన దేశ నాయకులు, స్వాతంత్రం కొరకు చేసిన త్యాగాలు, కొనియాడారు, అలాగే గణతంత్ర దినోత్సవం గురించి తెలియజేశారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం. దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ భావాలు ఉన్నాయని, అది రాజ్యాంగం మనకు ఇచ్చిన వరం అని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప మానవతావాది, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్,ఆర్ఐ,విఆర్వోలు, పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎంపీడీవో

ధర్మవరం రూరల్ జనవరి 26 ప్రభాతవార్త



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం మండల ప్రజా పరిషత్ అధికారి ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తొలిత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాయి మనోహర్ తమ సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఉత్తమ ఉద్యోగుల అవార్డు గ్రహీత ల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున ఈ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మండల కార్యాలయ అధికారులు సిబ్బంది ఎంపీడీవోకి శుభాకాంక్షలు తెలియజేశారు

## దశబ్ద కాలం తర్వాత డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న దేవినేని అవినాష్

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త:

ప్రత్యేక చొరవతో పనులకు మొదలయ్యేలా చూసిన బ్రహ్మోత్స వాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. పట్టాభిరామ ఆలయ చైర్మెన్ దేవినేని అవినాష్. ఇందులలో భాగంగానే కోట వీధిలో దశబ్ద కాలం నుండి మొరుగు పడిపోయిన డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభించారు. పరిశీలించిన వారం లోపలే పనులు చేయడం చాలా ఆనందంగా ఉందని రాముడి భక్తులు, కోట కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాముడి ఆలయం ముందుర శుభ్రం చేసి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచనున్నారు. ఈ విషయంలో ఆలయ చైర్మెన్ దేవినేని అవినాష్ ప్రత్యేక శ్రద్ధ చూపించడం విశేషం.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న తెలుగుదేశం నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదిక వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మొదలగు మండల పార్టీ అధ్యక్షులు ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకుని స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -విద్యార్థులు సాయికిరణ్, నీరజకు యూత్ ఐకాన్ అవార్డుల ప్రధానం



అవార్డులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రామకృష్ణ, అధ్యాపకులు

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జండాను ఎగురవేసిన అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రామకృష్ణ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో నిస్వార్థంగా, చురుగ్గా పాల్గొన్న విద్యార్థులు సాయి కిరణ్, నీరజకు యూత్ ఐకాన్ అవార్డులను ప్రధానం చేసి క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రామకృష్ణ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని 1950 జనవరి 26ను భారతీయులందరూ గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

## ఇంటింటికి కొళాయి కోసం రూ.291 కోట్లతో ప్రతిపాదనలు

రాయదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త:



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచి నీటి సరఫరా కోసం సమగ్ర ప్రాతిపాదనలు రూపొందించాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గ్రామీణ నీటి పారుదల అధికారులను ఆదేశించారు. పల్లెల్లోన్ల ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడానికి రూపొందించిన ప్రాథమిక ప్రతిపాదనలపై సంబంధిత అధికారులతో ఆదివారం సాయంత్రం రాయదుర్గంలోని తన నివాసంలో సమీక్ష చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదకు మండలాల్లో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత నీరకు అందించడానికి సుమారు రూ.291కోట్లతో తాజాగా ప్రాథమికంగా ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఆర్‌డబ్లుఎస్ డిఈ శ్రీనివాసులు ఎమ్మెల్యే కాలవకు వివరించారు. పిఏబిఆర్ నుంచి శ్రీరామిరెడ్డి పథకం ద్వారా ప్రస్తుతం నీటిని అందిస్తున్న పైప్‌లైన్ మార్చి దాని సామర్థ్యం పెంచాల్సిన అవసరాన్ని అధికారులు ప్రతిపాదనల్లో చేర్చారు. పన్నెండు ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన సదరు పైప్‌లైనుకు తరుచు మరమ్మతులు వస్తున్న కారణంగా దానిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. దాంతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు పంపిణీ పైప్‌లైన్ల నిర్మాణానికి రూ.155కోట్లు అవసరం ఉంటుందన్నారు. అలాగే సుమారు 90నీటి ట్యాంకులు నిర్మాణానికి పంపిణీ లైన్ల ఏర్పాటుకు రూ.56.89కోట్లు అవసరం అవుతుందన్నారు. మొత్తం మీద రూ.291కోట్ల రూపాలయ వ్యయంతో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచి నీటిని అందించవచ్చని అధికారులు ఎమ్మెల్యే కాలవకు వివరించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ఫించన్ల పంపిణీ కోసం ఇటీవల నేమకల్లు గ్రామాన్ని సందర్శించిన సమయంలో రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ ప్రజలకు రక్షిత మంచి నీటిని ప్రాధాన్యత క్రమంలో అందిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా అధికారులు రూపొందించిన రూ.291కోటల వ్యయం కాగల ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటికి పాలనపరమైన ఆమోదం అభించేందుకు కృషి చేస్తానని కాలవ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ జలజీవన్ మిషన్ ద్వారా అందించే నిధులు అనుసందానంతో సాధ్యమైనంత త్వరగా ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

## దేశం పైన ప్రతి ఒక్కరి బాధ్యత ఉండాలి



జెండా ఆవిష్కరణ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

కణేకల్లు, జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం వేడుకలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ పనికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ పనికుమార్ భారత దేశం త్రివర్ణ పథకాన్ని ఎగరరవేశారు. మహాత్ముల పోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పనికుమార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం మనందరి బాధ్యత అన్నారు. భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరు తమ వంతుగా దేశం పైన విశ్వాసం ప్రేమ గౌరవం ఉండాలన్నారు.

## పండుగలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాయదుర్గం రూరల్, జనవరి 26 ప్రభాతవార్త



జెండా ఆవిష్కరిస్తున్న మున్సిప్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గం పట్టణంతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వాణిజ్య భవనాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కొండయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పోలీస్‌స్టేషన్లో సీఐ జయానాయక్, జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ నాగమణి, వివిధ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు మువన్నెల జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అలాగే పట్టణంలలోని తెలుగుదేశం, వైయస్ఆర్‌సిపి, బిజెపి తదితర కార్యాలయాల్లో కూడా వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మాణానికి విరాళం

లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని గలిబిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి దేవాలయాన్ని రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆదివారం సందర్శించి ఆలయం నిర్మాణానికి 30 వేల రూపాయలను వాల్మీకి కమిటీ సభ్యులకు అందచేశారు. అనంతరం వాల్మీకి సోదరులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఆదినారాయణ, ఎంపిటిసి పద్మావతమ్మ, సీనియర్ నాయకులు బోర్ల అంజినరెడ్డి, మంజునాథ్, వాల్మీకి పెద్దలు ఆంజనేయులు, భగవంతప్ప, గ్రామ వాల్మీకి సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

## సీకే పల్లి వసతి గృహంలో విద్యార్థుల పస్తులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం...!

### సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు...!

ధర్మవరం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త

రాప్తాదు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి పల్లి విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ఉన్నతాధికారుల తెలుస్తోంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకుండా పస్తులు ఉంచిన ఘటనపై జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి సంఘటనపై ఆరా తీశారు సిఎం చంద్రబాబు. చెన్నేకొత్తపల్లి వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండని వార్డెన్, సంబంధిత ఉద్యోగుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికార వర్గాలకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి విషయం తెలిసిన వెంటనే విద్యార్థులకు తక్షణమే భోజనం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశించిన వెంటనే విద్యార్థులకు భోజనం సమకూర్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశాలు చేసినట్టు జిల్లా కలెక్టర్ ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి, జడ్పిటిసిల ఆధ్వర్యంలలో జెండా ఆవిష్కరణ

డి.హీరేహాళ్, జనవరి 26 ప్రభాతవార్త:

గణతంద్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార రంగ సంస్థల కార్యాలయాల వద్ద నువ్వువన్నెల జజెండాను ఆవిష్కరించి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించి నివాళు లర్పించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటి తహాసీల్దార్ బసవకుమార్, ఎంపిడిఓ దాస్ నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పవిత్ర, జడ్పిటిసి హసీనా బాను, ప్రజా ప్రతినిధులు, తెలుగు పాఠశాల విద్యార్థులతో కలిసి త్రివర్ణ పథకాన్నిఎగరవేసి జెండా వందనం చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి, సచివాలయంలో కార్యదర్శి వెంకరటమణ, సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ కరిడి మల్లికార్జున, వార్డు సభ్యులు జండా వందనం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది త్రివర్ణ పథ కాన్ని ఎగరవేసి జండా వందనం తెలిపారు. మండల పరిధిలోని సచివాలయాల్లో కార్యదర్శులు, సిబ్బంది, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు జండా వందనం చేశారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లతో కలిసి త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి జండా వందనం అనంతరం సాంస్కృ తిక కార్యక్రమాలు, ఆటల పోటీలు తదితర అంశాలల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా పాఠశాలలకు స్కూల్ కమిటి ఛైర్మెన్‌లతో బహుమతులు ప్రధానం చేశారు.

## పండుగల గణతంద్ర దినోత్సవ వేడుకలు



గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

గుమ్మఘట్ట, జనవరి 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో పండుగ వాతావరణంలలో ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు స్వతంత్ర సమరయోధుల వేషధారణలు చిన్నారులు ఆకట్టుకున్నారు. పాఠశాల దగ్గర గ్రామ ప్రజలు మరియు గ్రామ యువకులు, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని బిటిపి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు చేసిన పలు నుత్యాలకు గ్రామ ప్రజలు ఈలలు, చప్పట్లతో చిన్నారులను ప్రోత్సహించారు. ముఖ్యఅతిథులుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టిడిపి ఎస్సీఎల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ, హెడ్మాస్టర్ వెంకటేశులు, ఉపాధ్యాయులు, కమిటి ఛైర్మెన్ పూలచెర్ల రాజు, బెస్తమూర్తి, సూరి, రవిచంద్ర, జయరాంరెడ్డి, గొల్ల తిమ్మన్న మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థినీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త



జండాను ఆవిష్కరించిన సహాయ కమిషనర్ కె.రాణి సిబ్బంది

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాదాయశాఖ కార్యాలయం ముందు జాతీయ జెండాను మఠం సహాయ కమిషనర్ కె.రాణి ఎగురవేశారు. జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పాఠశాలల్లో రాజ్యాంగంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. పట్టణంలోని జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన షాహిబా, విగ్నేష్, తౌసిఫ్, ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన లాలు నాయక్, మణికంఠ, నక్షత్రం, జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన అల్మాస్, రుకియా, హాసిని మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి ప్రోత్సాహక బహుమతులు అందుకున్న వారిలో ఉన్నారు. విద్యార్థులను సహాయ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజెంటు పి.రాజన్న గౌడ్, విద్యావేత్త డి. ఎర్రిస్వామి ఆయా పాఠశాలల బాధ్యులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి పదవికి రాజీనామా చేసి తెదేపాలో పోటీ చేయండి



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

బ్రహ్మ సముద్రం.జనవరి 26. ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని కోనాపురం గ్రామము నందు మండల వై ఎస్ ఆర్ సి పి నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా.ఎంపిపి కంభం చంద్రశేఖర్.సీనియర్ నాయకుడు గంగాధర్ పలువురు మండల స్థాయినాయకులు విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ బ్రహ్మ సముద్రము మండల కేంద్రం నందు జడ్ పి టి సి ప్రభవతమ్మ ప్రెస్ మీట్ నిర్వహించి మండలంనందు వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా తాను మహిళా జడ్ పి టి సి ఆనీ నాకు సరైన గౌరవం ఇవ్వనందుకు ప్రజల మండల అభివృద్ధి కోసం వై.యస్.ఆర్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరానని అనడం హాస్యాస్పదం అన్నారు.వై ఎస్ ఆర్ సి పి పార్టీ యొక్క పార్టీ ఫ్యా న్ గుర్తుపై గెలిచిన ప్రభావతమ్మ ఒక పార్టీ సభ్యత్వానికి కాకుండా. జడ్ పి టి సి పదవికి సైతం రాజీనామా చేసి ఎన్నికలు నిర్వహించి తెలుగు దేశం పార్టీ పై గెలిచి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఒక జడ్ పి టీసిగా ఉంటూ జిల్లాపరిషత్ నుండి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేయడానికి ఎవరూ అడ్డుపడలేదని సుమారు 80 లక్షల రూపాయలు నిధులు వచ్చాయని త్రాగునీటి.బోర్లు మోటార్లు మండలంలో వెయ్యించడం జరిగిందని 80 కోట్లతో మంగంపల్లి గ్రామము నుండి కన్నేపల్లి వరకు బి.టి రోడ్డు మంజూరు చేసింది వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వ మేనన్నారు. ఇవ్వన్నీ జడ్ పి టి సి ప్రభా వతమ్మకు తెలీయడా తెలిసి ఉండి కూడా ఇష్టానుసారంగా ప్రెస్ మీట్ ల యందు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి. కన్వీనర్ బసవరాజు పోలేపల్లి లోకేష్ పాలబండ్ల చంద్ర శేఖర్.సీనియర్ నాయకుడు గంగాధర్.మండల వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

06ATP26_06ATP26.qxd 27-01-2025 AM 12:13 Page 1



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



భారతదేశ చిత్రపట ఆకారంలో నిలబడి మూడు రంగుల జెండాతో దేశభక్తిని ప్రదర్శిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 26 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా కరెస్పాండెంట్ అయిన కేసునీత సంగప్ప మరియు అకాడమిక్ డైరెక్టర్ అయిన కే. నరసింహ చారి హాజరయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి తివర్ణ పథకాన్ని ఎగిరివేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు భావి భారత పౌరులుగా తయారు కావాలని దేశాభివృద్ధికి పాటుపడాలని, అభివృద్ధి చెందిన దేశాలతో పాటు భారతదేశ అభివృద్ధికి తోడ్పడాలని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఎం. వన్నూరు స్వామి మరియు ప్రైమరీ ప్రధానోపాధ్యాయుడు పి .ఖాసిం మరియు ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

## పండుగల గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**శెట్టూరు. జనవరి 26, ప్రభాతవార్త**



స్వతంత్ర సమరయోధుల ఫోటోలను గ్రామంలో ఊరేగిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పండుగ వాతావరణంలో ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు. స్వతంత్ర సమరయోధుల వేషధారణలు చిన్నారులు ఆకట్టుకున్నారు. పాఠశాల దగ్గర గ్రామ ప్రజలు మరియు గ్రామ యువకులు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని లక్ష్మమ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు చేసిన పలు ను త్యాలకు గ్రామ ప్రజలు ఈలలు చప్పట్లతో చిన్నారులను ప్రోత్సహించారు ముఖ్య అతిథులుగా. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లు మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి మాజీ సర్పంచ్ మరి స్వామి వైస్ సర్పంచి గురుమూర్తి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థినీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 50 ఏళ్ల నాటి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికలో గురువులతో విద్యార్థులు

**కళ్యాణదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త**

యాభై వసంతాల అనంతరం పదవ తరగతి, ఇంటర్ చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో కలుసుకొని నాటి విద్యార్థి జీవితాన్ని గత స్మృతులను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా అపూర్వ కలయిక కోఆర్డినేటర్లు ఎల్ఐసి మురళి, నూరుల్లా, మేడ సుబ్రహ్మణ్యం వ్యవహరించి వేడుకను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 50 సంవత్సరాల క్రితం 1975 లో పదవ తరగతి 197577 ఇంటర్మీడియట్ కళాశాల జీవితంలో చదువుకుని నేడు జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, స్థిరపడి ఉన్న, తమ జీవిత విశేషాలను ఒకే వేదికపై నెమరు వేసుకున్నారు. 50 వసంతాల అనంతరం తాము కలిసి చదువుకున్న విద్యార్థులు పరస్పరం పలకరింపులతోనే కాదు ఆలింగనాలతో ఆప్యాయతలను పంచుకున్నారు. తమ జీవిత విశేషాలను పంచుకుంటూ మరిచిపోయిన స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ గురువులు నాగభూషణం, శ్రీరాములులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండు బ్యాచుల కు సంబంధించి వందమంది దాకా పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికలో కలుసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా ఎగురవేస్తున్న షర్మిల

**బెలుగుప్ప, జనవరి 26 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు జనవరి 26 1950 సంవత్సరం నుంచి రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ చేసుకుంటున్నామని, ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని, ప్రతి ఒక్కరికిచదువు అవసరమని అన్నారు. మన దేశం అభివృద్ధి కావాలంటే యువత చదువులో ముందంజలో ఉండాలని, ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశం అభివృద్ధిలో ముందుందని అందువల్ల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలు జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి పృథ్యుసాగర్, డాక్టర్ కార్తిక్‌కుమార్‌రెడ్డి, విద్యాధికారి మల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపిపి పెద్దన్న, పెద్ద తిప్పయ్య, ప్రభుత్వ అధికారులు, ఎస్ఐ శివ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాపు

**బొమ్మనహాల్, జనవరి 26 ప్రభాత వార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,మాజీ జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య మరియు నగర బిజెపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాపు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం లిటిల్ రోజెస్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం రోగులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున కార్యదర్శి కంబాల తిమ్మారెడ్డి పర్యవేక్షణలో వివిధ గ్రామాల నుండి వచ్చిన కంటి రోగులకు పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు మల్లికార్జున, మంజునాథులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు అందించారు. కంటి శుక్లాలు ఉన్న పలువురి కంటి రోగులను ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ కంటి శుక్లాలతో చీకటి జీవితాలు గడుపుతున్న పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి శుక్లాలు ఉన్న రోగులను ఉచిత బస్సు ప్రయాణంతో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచిత ఆపరేషన్లు చేయిస్తామని అలాగే కంటి అద్దాలు మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కంటి రోగులు ప్రతి నెల నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హెచ్చెల్సీకి అదనపు జలాలు

### ఫిబ్రవరి మొదటివారం వరకు సాగునీరు.



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఫైల్‌ఫోటో

**రాయదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త:**

తుంగభద్ర ఎగువ కాలువకు మరో టిఎంసి నీటిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు అదనంగా ఓటిఎంసి నీటి మళ్లింపునకు ఈఎన్సీ వెంకటేశ్వరరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఓ ప్రకటనలో వివరించారు. ఈ ఏడాది నీటటి వాటా ఈ నెల 27వ తేదీ నాటికి ముగియనుండగా తాజా కేటాయింపుతో ఫిబ్రవరి మొదటి వారం వరకు తుంగభద్ర ఎగువ కాలువకు నీరందనున్నట్లు తెలియజేశారు. ప్రధాన కాలువ ఆయకట్టు పరిధిలో సాగులో ఉన్న పంటలను కాపాడటంతో పాటు వేసవిలో తాగునీటి కోసం పీఏబిఆర్ కుడికాలువ పరిధిలో చెరువులకు నీరు ఇవ్వటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కణేకల్లు చెరువు కింద రెండో పంట సాగుకు నీరందనుందని తెలిపారు. ఆయకట్టు పరిధిలో సాగునీటి కొరత, పీఏబిఆర్ చెరువులకు నీటి సరఫరా అంశాన్ని ఇటీవల ఫోను ద్వారా ఈఎన్సి దృష్టికి తీసుకెళ్లినట్లు కాలవ పేర్కొన్నారు. ఈ ఏడాది హెచ్చెల్సీ వాటా కింద టిబి బోర్డు 30.354టిఎంసిల నీటిని కేటాయించిందన్నారు. దానికి తోడు కేసీ కెనాల్ వాటాలో తొలిదశలో రెండు టిఎంసిలు మళ్ళించగా, తాజాగా మరో టిఎంసి మంజూరు చేస్తూ తుంగభద్ర బోర్డు కార్యదర్శికి మన ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. దీంతో ఈ ఏడాది ఎప్పుడూ లేనంత గరిష్ఠంగా 33.345టిఎంసిల నీటి కేటాయింపులు దక్కినట్లయిందని ఆయన వివరించారు.

## కురుబలను ఆర్థికంగా ఆదుకోండి

### రాష్ట్ర రైతు అధ్యక్షుడు కురుగోడ



జిల్లా కలెక్టర్ ను సత్కరిస్తున్న మండల కురువ సంఘం అధ్యక్షుడు

**బ్రహ్మ సముద్రం.జనవరి.26. ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు కూరుగోడ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలోని.పోలీసు పరేడ్ గ్రౌండ్స్ మైదానం నందు అనంతపురము జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.మరియు జయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ. అసిస్టెంట్ కలెక్టర్ విన్నూత్న పిడి. ఈశ్వరయ్య.డి పి.యం.గంగాధర్.పై అధికారులను కంబల్లతో సత్కరించి కళ్యాణదుర్గం నియోజక వర్గంలో నీ కురుబలకు గుర్తింపు కార్డులు ఇచ్చికురుబలను ఆర్థికంగా ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.సదరు అధికారులు స్పందించి సాధ్యమైనంతవరకు మీయొక్క సమస్యలు పరిష్కరిస్తామని తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో.గుండిగానపల్లి మాజీ సర్పంచ్ మారేక్క.రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు కురు గౌడ . బ్రహ్మ సముద్రం మండల కురుభ సంఘం అధ్యక్షుడు నాగరాజుపాల్గొన్నారు

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కుందుర్పి, జనవరి 26 ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాకు వందనం చేస్తున్న దృశ్యం

కుందుర్పి మండలం జంబులగుంప గ్రామ సచివాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచు గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ సెండాను సచివాలయ సిబ్బంది ఆవిష్కరించిన అనంతరం గ్రామ సర్పంచు గంగాధర్ మాట్లాడుతూ.. కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ, ప్రతి పౌరుడు దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలనేలా రూపొందించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం అన్నారు. ప్రజలం దరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది,పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాయదుర్గం టౌన్ జనవరి 26 (ప్రభాతవార్త)**

రాయదుర్గం పట్టణంలోని పార్వతీనగర్ ఒకటవ సచివాలయ ప్రాంగాణం నందు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప పలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ముందుగా పార్వతినగర్ 1వ సచివాలయ ప్రాంగణం నందు సచివాలయ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతం ఆలపించి చైర్ పర్సన్ పిల్లలకు స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ పోరాళ్ల శివ, సచివాలయ అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు. అనంతరం కళ్ళీమఠం హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప పాల్గొన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు రవి బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పోరాళ్ళు శివ, కో ఆప్షన్ మెంబెర్ నజీర్, స్కూల్ కమిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రాయదుర్గం పురపాలక సంఘం నందు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్లు, మునిసిపల్ కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, వార్డు ఇన్చార్జు పాల్గొన్నారు.

## గుత్తిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్

**గుత్తి, జనవరి 26 ప్రభాతవార్త**

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియాలు పతాకావిష్కరణ గావించారు. అదేవిధంగా పోలీసుస్టేషన్‌లో అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ మోహన్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఓబులేసు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి విశాలాక్షి, ఎంపిడిఓ ప్రభాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డిఇఇ రెహనావాసిమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మహమ్మద్‌అలీ, కోర్టు ప్రాంగణంలో అదనపు జిల్లా జడ్జి శ్రీహరి, రైల్వే డీజిల్‌షెడ్ ప్రాంగణంలో సీనియర్ డిఎంఇ ప్రమోద్‌కుమార్ పతాకావిష్కరణ గావించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో సంబంధిత ప్రిన్సిపాళ్లు, హెడ్మాస్టర్లు పతాకావిష్కరణ గావించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గాంధీచౌక్ వద్ద మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, సీనియర్ నేత వలిసాహెబ్, సిపిఐ కార్యదర్శి రామదాసులు పతాకావిష్కరణ గావించారు. అదేవిధంగా గుత్తి అనంతపురం రోడ్డులో వున్న మదరసాలో గణంత్ర దినోత్సవ వేడుకలను చైర్మన్ అబ్దుల్‌హక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## విజయభాస్కర్‌కు గ్రీన్ వారియర్ అవార్డు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

**గుత్తి, జనవరి 26 ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన కోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా గ్రీన్ వారియర్ అవార్డు దక్కింది. ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఈ అవార్డును ప్రకటించింది. 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా విజయభాస్కర్‌చౌదరి ఈ అవార్డును అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు. అదేవిధంగా ఆర్టీసి డిపోలో సీనియర్ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పికె రాముడుకు ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందచేశారు. ఆయనను తోటి ఉద్యోగులు అభినందించారు.

## ఆదేశాలున్నా..ఆచరణ సున్నా..!

### - యథేచ్ఛగా మాంసం విక్రయాలు - పట్టించుకోని అధికారులు



యథేచ్ఛగా మాంసం విక్రయిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం రోజున మాంసం విక్రయాలు జరపకూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చినా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలుకు నోచుకోలేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదివారం పట్టణంలో మాంసం విక్రయాలు యథేచ్ఛగా నిర్వహించారు. అధికారులు ముందురోజు దండోరా వేయించి, విక్రయదారులకు ముందస్తు నోటీసులు జారీ చేయాలి, అంతేకాకుండా మరుసటి రోజు కూడా ఆయా ప్రాంతాలను పర్యవేక్షించి విక్రయాలు జరిపే వారిని మందలించి జరిమానాలు విధించాలి. అయితే అధికారులు మాత్రం తూతూ మంత్రంగా ముందస్తు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. అనంతరం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రధాన కూడళ్లు, రోడ్డు పక్కన ప్రాంతాల్లో కూడా విక్రయదారులు జరిమానాలు విధిస్తారన్న జంకూ బొంకు లేకుండా అమ్మకాలు కొనసాగించారు. గణతంత్ర దినోత్సవం నాడు ఇంత బహిరంగంగా అమ్మకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా వుందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌ను ప్రభాతవార్త వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, జనవరి 26 ప్రభాతవార్త**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎంఇ, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ అధికారులు, డిఎల్‌డిఓ కార్యాలయంలో విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్‌లు జెండా ఆవిష్కరించారు.

## వన్నెదొడ్డిలో గడ్డివామి దగ్ధం

**గుత్తి, జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని వన్నెదొడ్డి గ్రామంలో లక్ష్మీనారాయణ అనే రైతుకు చెందిన గడ్డివామి అగ్నికి ఆహుతైంది. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారా లేక ప్రమాదవశాత్తు జరిగిందా అన్నది తెలియాల్సి వుంది. ఈ సంఘటనలో దాదాపు 60 వేల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించింది. ఈ ప్రమాదంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.



గడ్డివామి దగ్ధమవుతున్న దృశ్యం

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జండా ఎగురవేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**

ఉరవకొండలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి, తహశీల్దార్ కార్యాలయం ముందు డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్ జండా జండా ఎగురవేయగా ఎంపీపీ యం.నరసింహులు, కార్యాలయ సిబ్బంది, పలువురు ఎంపీటీసీలు హాజరయ్యారు. మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ జండా ఎగురవేయగా సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యులు తదితరులు హాజరయ్యారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంవద్ద బి.నాగేంద్రబాబు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంవద్ద ఏడీఏ బి.పద్మజ, రైతు భరోసా కేంద్రంవద్ద ఏఓ జి.శుభకర్, గృహనిర్మాణశాఖ కార్యాలయం ముందు డీఈఈ బి.హనుమప్ప, అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌వద్ద సీఐ బి.మహానంది జండా ఎగురవేయగా ఎస్ఐ పి.జనార్దననాయుడు హాజరుకాగా రూరల్ సర్కిల్ కార్యాలయం ముందు సీఐ సయ్యద్ చిన్నగౌస్, విశ్రాంత ఉద్యోగుల భవనంవద్ద అధ్యక్షులు కె.క్రిష్టప్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.మమత, చిన్నముష్టూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వై.సురేష్‌బాబు జండా ఎగురవేసి కళాశాల ప్రాంగణ నియామకాధికారి ఎస్.అలీహాఫ్ హుస్సేన్, ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేష్‌నాయక్‌ను షాలువాలు కప్పి సన్మానించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాలవద్ద ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు, ఎంఆర్‌సీలో ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, లయన్స్‌క్లబ్‌లో క్లబ్‌లో అధ్యక్షులు యం.సి.జయకృష్ణ జండా ఎగురవేయగా ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్‌లో ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు జండా ఎగురవేశారు. రాకెట్ల పీహెచ్‌సీలో జరిగిన వేడుకల్లో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ స్వర్ణలత, ఫార్మసిస్టు మంగమ్మ, ఎల్‌టీ రాణి, స్టాఫ్ నర్సు జీనతున్నీసా, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్ పాల్గొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

### ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామి రెడ్డి హితవు

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మహిళలను ఆంధ్ర శశికళలు అంటూ కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, రాజకీయాలలో లబ్ది పొందాడానికి గౌరవంగా ఉన్న గృహిణుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్యని ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తమిళనాడు రాష్ట్రనికి చెందిన శశికళతో మహిళలను పోల్చుతూ, ఆమె చెప్పినట్లే రాష్ట్రంలో వైయస్సార్సీపీ నడుస్తోందని చెప్పడం అర్థ రహితమన్నారు. రాజకీయ పార్టీ పరంగా విభేదాలు ఉండటం సహజమని, విమర్శలు, ప్రతి విమర్శలు కూడా సహజమని అవి సంస్థాగతంగా ఉండాలి తప్ప అందులోకి మహిళలను లాగి రాజకీయంగా లబ్ది పొందాలనుకోవడం హుందాతనం అనిపించుకోదని హితవు పలికారు. ఇకనైనా డొక్కా మాణిక్యవరప్రసాద్ తన తప్పుని తెలుసుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్సీ వై.శివరామ రెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మదరసాలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**



మదరసాలో జండా ఎగురవేస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

పట్టణంలోని బళ్లారి రోడ్డు 42వ నంబర్ జాతీయ రహదరికి పక్కనగల అల్ జామి అతుల్ ఇస్లామి యాహినూరుల్ హుదా మదరసాలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

## జై కిసాన్ ఫౌండేషన్‌కు అనంత అవార్డు

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకొంటున్న దృశ్యం

జై కిసాన్ ఫౌండేషన్ అనంత అవార్డు అందుకుంది. జిల్లా కేంద్రం అనంతపురంలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవంలో అవార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ చేతుల మీదుగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, రజనీకుమారి దంపతులు అందుకున్నారు. గత 7 సంవత్సరాలుగా వ్యవసాయాభివృద్ధి, రైతు కుటుంబాల సంక్షేమానికి విశేష సేవలందించినందుకు గాను జై కిసాన్ ఫౌండేషన్‌ను అనంత అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ ఫౌండేషన్‌కు అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవలకు ప్రోత్సాహకాలు





డిప్యూటీ సీటీఎం శ్రీలక్ష్మి చేతుల మీదుగా అవార్డులు అందుకొంటున్న సిబ్బంది

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**

పట్టణంలో ఆర్టీసీ డిపోలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీటీఎం శ్రీలక్ష్మి ఉత్తమ ఈపీకే సాధించిన ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు బి.శ్రీనివాసులు (కండక్టర్), డిపోలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన డిపో కార్యదర్శి బి.మహబూబ్ ( డ్రైవర్), ఉత్తమ మెకానిక్‌గా ఎం.ఆర్.ప్రసాద్, ఉత్తమ ఎలక్ట్రీషియన్‌గా రామాంజినేయులుకు ప్రశంసా పత్రాలను అందించారు.

08ATP26_08ATP26.qxd 27-01-2025 AM 12:18 Page 1



కెజిఎ గుప్తా కళాశాలలో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు

← పతాకాన్ని ఎగురవేస్తున్న అధ్యక్షులు

**అగళి, జనవరి 26 ప్రభాతవార్త**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అగళి కెజిఎ గుప్తా కళాశాలలో విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల నూతన అధ్యక్షులు బి.గోవిందప్ప పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు గోవిందప్ప మాట్లాడుతూ.. వక్తృత్వపు పోటీల్లో, వ్యాసరచన పోటీల్లో ప్రతిభను సాధించిన విద్యార్థులకు తన సొంత డబ్బులతో నగదు రివార్డును, దాదాపు 30 మంది విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కళాశాల, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలపారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడటం, తెలియజేయడం కమిటీ సభ్యులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, కోఆర్డినేటర్ శివప్ప, ఉపాధ్యక్షులు రవికుమార్, కృష్ణప్ప, కమిటీ సభ్యులు రామకృష్ణప్ప, రంగనాథప్ప, ఫైనాన్స్ నారాయణప్ప, శేషచలం, కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి



పతాకావిష్కరణ చేస్తున్న జడ్పిటిసి

**అగళి, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జడ్పిటిసి పాల్గొన్నారు. అగళి ఆదర్శ పాఠశాలలో పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి రిపబ్లిక్‌డే దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్సిపాల్ జాఫర్, అధ్యాపక బృందం వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా అగళి ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి ఉమేష్ పతాకావవిష్కరణ చేశారు. అగళి ఉన్నత పాఠశాల విద్యార్థులు అగళి పుర వీధుల్లో దేశ నాయకుల చిత్రపటాలను పట్టుకుని గణతంత్ర దినోత్సవ ఉద్దేశాన్ని శ్లోగన్ నినాదాల రూపంలో వ్యక్త పరిచారు. అగళి బస్టాండ్ ప్రాంతంలో విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆలూడి పాఠశాలలో జడ్పిటిసి ఉమేష్, ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేసి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు వరదరాజులు పాల్గొన్నారు.

ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గణతంత్ర వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం స్థానిక కమలానగర్ నందు ఉన్న ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయం నందు ఈ రోజు అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ నేతృత్వంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు సంపాదకుడు అడ్వకేట్ శ్రీహరి మూర్తి పతాక ఆవిష్కరణ గావించగా అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రొల్ల భాస్కర్ , ఎస్సార్ సొసైటీ సభ్యులు పాల్గొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, సంపాదకులు సాకే శ్రీహరి మూర్తి మాట్లాడుతూ భారతదేశం నిజమైన స్వతంత్ర దేశంగా పూర్తి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం 1950 జనవరి 26న మనకు ఈ రాజ్యాంగం అందించి స్వాతంత్ర ఫలాలను ప్రతి ఒక్క భారతీయునికి అందేలా చేసిన రాజ్యాంగ నిర్మాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని దేశం నలుమూల ఒక పండగల జరుపుకోవడానికి స్వాగతిస్తుంది భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశం ఎన్నో కులాలు, మతాల లిపులు, జాతులు అనేక ప్రాంతాలుగా విభజించ బడిన ఈ రాజ్యాంగ స్ఫూర్తితో అందరికీ సమాన హక్కులు విధులు కల్పించడం జరిగిందని, ఈ ప్రాథమిక హక్కులతో పాటు తమరు తమ విధులలో కూడా తమ బాధ్యతలన సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడి అన్న గురజాడ అప్పారావు గారి స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో అందరూ భాగం కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి నాగ శివ కుమార్ రిత్విక్ సాయి ఉపాధ్యాయుడు సుదీర్ పాల్గొన్నారు.

## మెగా అవార్డును అందుకున్న లెజెండ్ రంజాన్

**గుంతకల్లు, జనవరి 26 ప్రభాతవార్త**



మెగా అవార్డును అందుకుంటున్న లెజెండ్ రంజాన్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెగా అభిమానుల ఆధ్వర్యంలో ప్రదానం చేసిన మెగా అవార్డును పట్టణానికి చెందిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రంజాన్ ఆదివారం అందుకున్నారు. కర్నూల్ జిల్లా ఆదోని పట్టణంలో స్వచ్ఛంధ్ర సేవా సంస్థలకు అత్యధికమార్లు రక్తదానం చేసిన వారికి ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా ఆదోని నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మల్లప్ప, పారిశ్రామికవేత్త విట్టా రమేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు రంజాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞులు తెలిపారు.

## కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో 1,158 గ్రాముల బంగారం మాయం

### రీజనల్ ప్రాజెక్ట్ హెడ్ ఫిర్యాదుతో మేనేజర్, మరో నలుగురిపై కేసు నమోదు

### గతంలోనే ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన వార్త

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని కనకదుర్గ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీలో 1,158 గ్రాముల బంగారం మాయమైంది. ఈ విషయమై ఆదివారం సదరు కంపెనీ రీజినల్ ప్రాజెక్టు హెడ్ తిరుపాల్ ఫిర్యాదు చేశారని ఉరవకొండ యుపిఎస్ సీఐ బి. మహానంది తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు బ్రాంచ్ మేనేజర్ పల్లా రాజేష్ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా కనకదుర్గ ఫైనాన్స్ కంపెనీలో బంగారం మాయమైన విషయాన్ని గత నెలలోనే వార్త దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. నాటినుండి ఈ విషయం బయటకు పొక్కకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందులోని ఉద్యోగులు కొందరు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో చివరికి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే రాజ్యాంగ పీఠిక మూలసూత్రం

– జూనియర్ సివిల్ జడ్జి రాకేష్

**పుట్టపర్తి టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**



జాతీయ పతాకాన్ని ఎగురవేసి అభివాదం చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ రాజ్యాంగ మూలసూత్రమని రాజ్యాంగ విలువల పరిరక్షణ దేశాభ్యుదయానికి దోహదం కలిగిస్తుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ స్పష్టం చేశారు. ఆదివారం 76వ గణతంత్రదినోత్సవాని పురస్కరించుకొని పుట్టపర్తి కోర్టు ప్రాంగణంలో ఉదయం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సమక్షంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన పిదవ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి రాకేష్ ప్రసంగిస్తూ రాజ్యాంగ విలువల పరిరక్షణ దేశాభ్యుదయానికి దోహదం కల్గిస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ రూపొందించిన చట్టాలకు లోబడి తీర్పులుంటాయని ధర్మం, సత్యవాక్కును ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ బార్ అధ్యక్షులు గంగిరెడ్డి తో పాటు న్యాయవాదులు అథావుర్ రహమాన్, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, నిడిమామిడి శ్రీనివాసులు, లెక్కల యదుభూషన్, వెంకట రమనప్ప, కృష్ణమూర్తి, కృష్ణప్రసాద్, చంద్రశేఖర్, ఇందిర, నాగార్జున, జానకంపల్లి శ్రీనివాస్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారులు



వివిధ వేషాధారణలో చిన్నారులు

**హిందూపురం టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు పాఠశాల నిర్వాహకులు జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషాధారణతో నృత్యాలు దేశభక్తి గీతాలతో ఆకట్టుకున్నారు పాఠశాలలో చదువుతున్న అనన్య తన నృత్యాలతో ప్రపంచ స్థాయి రికార్డు అందుకున్న సందర్భంగా విద్యార్థినికి కళాశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు అదేవిధంగా నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ టెక్నో పాఠశాల వేడుకలలో ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముత్యాలన్న, జగదీష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శిల్పవాణి, తస్విన్, రేణుకా దేవి ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఒలంపియాడ్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఏవో నవీన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో నరేష్ కృష్ణ,ఏపీవో జయమ్మ





ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎంపీడీవో నరేష్ కృష్ణ, ఏపీవో జయమ్మ

**పెనుకొండ జనవరి 26 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ అవార్డులు ను పెనుకొండ ఎంపీడీవో నరేష్ కృష్ణ ఏపీవో జయంమ్మ లు అందుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో అవార్డులను కలెక్టర్ టి ఎస్ చేతన్ అందజేశారు. ఉత్తమ అవార్డులు పొందిన ఎంపీడీవో, ఏపీవోలు రాష్ట్ర మంత్రి సవిత జిల్లా కలెక్టర్ చేతన్. కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అవార్డులో పొందిన ఎంపీ ఎంపీడీవో ఏపీవో లకు మండల పరిషత్ కార్యాలయం అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**అమరాపురం జనవరి 26 ప్రభాతవార్త**



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలో కనకన పల్లి ప్రాథమిక పాఠశాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం యువ నాయకుడు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ఆధ్వర్యంలో వివిధ ఆట పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు వివిధ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందరాజులు స్థానిక నాయకులు రామకృష్ణ ,డీలర్ తిప్పేస్వామి, పాఠశాల కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, తిప్పేస్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజు తారక్ మాట్లాడుతూ దేశ నాయకులు చేసినటువంటి త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ క్షేత్ర సహాయకుడిగా దేవరాజ్



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**అమరాపురం జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని వలస గ్రామ పంచాయితీ నందు ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న దేవరాజ్ ఉత్తమ క్షేత్ర సహాయకుడిగా జిల్లా డ్వామ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ ప్రసాద్ చేతుల మీదుగా ఆదివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు ,ఏ పీ ఓ జగదీష్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఉపాధి కూలీలు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉత్తమ క్షేత్ర సహాయకుడు అవార్డు అందుకున్న దేవరాజును అభినందించారు.

## ఉచితంగా డాకు మహారాజ్ చిత్రం ప్రదర్శన

**గుడిబండ జనవరి 26 ప్రభాతవార్త:**

సినీ హీరో నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా గుడిబండ మండల కేంద్రంలోని హనుమాన్ థియేటర్ లో డాకు మహారాజ్ చిత్రాన్ని అభిమానుల కోసం ఉచితంగా ప్రదర్శించారు.

## వడ్డెర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే



మునిస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, జనవరి 26 ప్రభాతవార్త**

వడ్డెర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన మంజుల మునిస్వామిని ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మునిస్వామి మరిన్ని పదవులు పొంది వడ్డెర్ల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, నాయకులు బండారు ఆనంద్, కౌన్సిలర్ ఉడుదాల ప్రభాకర్, తలారి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మహదేవ పురం క్షేత్ర రత్న అవార్డు అందుకున్న కర్ణాటక శాస్త్రీయ కళాకారులు



మహదేవపుర క్షేత్ర రత్న అవార్డులు అందుకున్న సాయిచరణ్ రాజు, సాయిశృతిలు

**పుట్టపర్తి (కల్చరల్), జనవరి 26, ప్రభాతవార్త**

బెంగుళూరులోని మహదేవపుర విధాన సభ క్షేత్రంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతకళాకారులు గాత్రయుగళం సాయి చరణ్, సాయి శృతిలు మహదేవ పురం క్షేత్ర రత్న అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీమంత్రి అరవింద లింబావళి, ప్రస్తుత శాసన సభ్యులు మంజుల అరవింద లింబావళినిర్వహణలో శనివారం ఈ అవార్డులను ప్రదానం చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో సాధకుల విశిష్టసేవలను గుర్తించి అభినంద పూర్వకంగా మహదేవపురం క్షేత్ర రత్న అవార్డులు ప్రధానం చేసినట్లు తెలియజేశారు.

## కొండూరులో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామంలో పిఎంఇజిపి పథకం కింద 16.50 లక్షల వ్యయంతో ఈడిగ ఆదిమూర్తి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆదివారం జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు సబ్సిడీతో పలు రకాల పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే లేపాక్షి సమీపంలో బిజెపి నాయకులు ఆదిమూర్తి పిఎంఇజిపి పథకం ద్వారా మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిఎం శేఖర్‌ను ఆదిమూర్తి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఎం.నరసింహమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి, లేపాక్షి మండల ఇన్‌చార్జ్ బడబాగ్ని అమర్‌దేవేంద్ర, జిల్లా నాయకులు బాబుప్రసాద్, కొండూరు నాగరాజు, నగేష్, సురేష్, అమర్, చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

## మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 26 ప్రభాతవార్త**

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిడిఒ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల వైస్‌ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, కార్యాలయం సిబ్బంది, ఏఒ సూర్యనారాయణ, సతీష్, నవీన్, తదితరులు పాల్గొని జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందన కార్యక్రమాలు చేపట్టారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మారుతిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం అనంతరం తహశీల్దార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమాల్లో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ధర్నాను జయప్రదం చేయండి




మాట్లాడుతున్న కమ్యూనిస్టు నాయకులు

**గోరంట్ల, జనవరి 26 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పనిముట్లు, రోజు వారి కూలీ 600 రూపాయలు, సంవత్సరానికి 150 రోజుల పనిదినాలు, దళితులకు స్మశానవాటికలు, పేదలకు ఇళ్ల స్థలాలు, దళితుల అన్యాక్రాంత భూములను కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించిన సర్వే ఆధారంగా వచ్చిన సమస్యలపై ఈ నెల 28వతేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతందన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని మాధవరాయుని దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధి కూలీలు, దళితులు పెద్దఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సీనియర్ సహాయకులుగా గుర్రన్న



కలెక్టర్‌తో అవార్డు అందుకుంటున్న దృశ్యం

**అగళి, జనవరి 26 ప్రభాతవార్త**

అగళి తహశీల్దారు కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ సహాయకులు గుర్రన్నను జిల్లాలో ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. ఉత్తమ సీనియర్ సహాయకులు గుర్రన్న ఆదివారం కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు స్వీకరించారు. అతను ప్రజలకు మంచి సేవలు అందించినందుకు గుర్తింపుగా ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా అధికారులు గుర్తించారని, అతని సేవలు ప్రజలకు మంచిగా ఉన్నాయని అవార్డు వచ్చినందుకు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, తహశీల్దారు సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

చెన్నెకొత్తపల్లి మండలంలో ని ప్రభుత్వ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ నందు, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు, చెన్నె కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు, ఎస్ఐ సత్యనారాయణ, తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ ఏ.సురేష్ కుమార్, జాతీయ జెండా ఆవిష్కరించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ, మన దేశ నాయకులు, స్వాతంత్రం కొరకు చేసిన త్యాగాలు, ఈ సందర్భంగా కొనియాడారు, అలాగే గణతంత్ర దినోత్సవం గురించి తెలియజేశారు.

## నాటిమహనీయుల కృషి ఫలితంగా దేశాభివృద్ధి

**కొత్తచెరువు, జనవరి 26, ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న సర్పంచ్ నరేంద్ర

ఎందరో పుణ్యమూర్తుల త్యాగ ఫలం, నాటి మహనీయుల కృషితోనే మనకు గణతంత్ర్య రాజ్యం సిద్ధించి దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందని కేశాపురం సర్పంచ్ నరేంద్ర పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధిలోని కేశాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు రియాజ్ బాషా ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండల కేంద్రమైన కొత్తచెరువులోని దర్గా ఆర్చ్ వద్ద ముస్లిం సోదరులు గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. అలాగే మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్డీవో

**పెనుకొండ జనవరి 26 ప్రభాతవార్త**



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఆర్డీవో ఆనంద్ కుమార్

గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ అవార్డును ఆర్డీవో ఆనందకుమార్ అందుకొన్నారు ఆదివారం పుట్టపర్తి లో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో కలెక్టర్ చేతన్ చేతుల మీదగా అవార్డున ఆయన అందుకొన్నారు ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లు రెవిన్యూ సిబ్బంది ఆయన కు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రిపబ్లిక్ డే ఉత్సవాలలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

**పావగడ, జనవరి 26 ప్రభాతవార్త**

విద్యార్థులకు వారంలో రెండు రోజులు రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే తుముల్ అధ్యక్షుడు హెచ్‌వి.వెంకటేష్ అధికారులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని స్టేడియం మైదానంలో నిర్వహించిన 76వ రిపబ్లిక్ డే ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరికి విద్య చాలా అవసరమని విద్య లేకపోతే జీవనమనుగడే కష్టతరంగా మారుతుందన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఒ జానకిరామ్, మున్సిపల్ అధ్యక్షుడు రాజేష్, మాజీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధేష్‌బాబు, టెంకాయల రవి, సమాజ సేవకుడు బత్తినేని నాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## వైభవంగా 76వ గణతంత్ర వేడుకలు

**రొద్దం,జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రొద్దం తెదేపా కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం మండల తెదేపా యువ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తెదేపా మండల కన్వీనర్ నరహరి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధులు పోరాట ఫలితం వారి త్యాగ ఫలితమే ఈరోజు మన దేశంలో స్వేచ్ఛగా తిరుగుతున్నామని తెలియజేశారు అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో వ్య నరసింహులు తిరుపాల్ నాయుడు శ్రీనాథ్ చౌదరి ఈ పవన్ కుమార్ అరుణ్ రెడ్డి చిన్నమంతురు పవన్ కుమార్ పెద్ద చిక్కల్ రెడ్డి పుల్లప్ప అక్బర్ లింగప్ప రుద్ర ప్రసాద్ నరసింహమూర్తి ఆదిశేషు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె పంపిణీ

**ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త**

ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 10 నెలలకు సంబంధించిన కొబ్బరి నూనె, సబ్బులు టవల్లు యూనిఫామ్, చెప్పులను సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఏ.గౌస్ సాహెబ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పగలు రాత్రి అన్న తేడా లేకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో భాగంగా ప్రతి ఏడాది వాటిని పంపిణీ చేయడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎం. రామాంజనేయులు, మీనుగ రవి తదితరులు పాల్గొన్నారు.

